క్లుప్తంగా

కర్నూలు వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వలంటీర్ శ్యామల

కొత్తపల్లి: మండలంలోని జీ.వీరాపురం గ్రామానికి చెందిన తలారి రాముల గత నెల బైక్ యాక్సిడెంట్‌లో కాలు విరిగింది. కర్నూలులో తన కొడుకు వద్ద ఉంటూ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ శ్యామల కర్నూలు వెళ్లి పెంచిన వితంతు పింఛన్ రూ.3,000 లను అందజేసింది.

సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



వైద్య సేవలపై ఆరా తీస్తున్న డాక్టర్ జఫ్రూల్లా

వెలుగోడు: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డీసీహెచ్ఎస్ డాక్టర్ జఫ్రూల్లా శుక్రవారం తనిఖీ చేశారు. అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, రోగులకు అన్నిరకాల సదుపాయాలు కల్పించాలని సూచించారు.

ఫైలేరియా పరీక్షలు

నందికొట్కూరు: ఇంటింటికీ వెళ్లి ఫైలేరియా రక్త పరీక్షలు చేస్తునట్లు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు. శుక్రవారం బీఎస్ఎసీఆర్ నగర్‌లో పలువురి నుంచి రక్తం సేకరించి ఫైలేరియా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం సావిత్ర, ఆశా నజురూన్‌బీ, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

మినీ గోకులం షెడ్ల లబ్ధిదారుల ధర్నా

కొత్తపల్లి: స్థానిక ఉపాధి కార్యాలయం వద్ద మినీ గోకులం షెడ్ల లబ్ధిదారులు ఎలకంటి చిన్న ఓబులేసు, నరాల నారాయణరెడ్డి, బాల చంద్రారెడ్డి తదితరులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. 2018లో షెడ్లు నిర్మించుకున్నా ఇంత వరకు బిల్లులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిల్లులు మంజూరు చేయాలని ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ సుబ్రమణ్యానికి వినతి పత్రం అందించారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



అక్షింతలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తపల్లి: అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అయోధ్య రామయ్య అక్షింతలను మండల కేంద్రంలో ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిధి సమర్పణ అభియాన్ మండల ప్రముఖ్ రామకృష్ణ, సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు రాజేష్, హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎంపిక

ఆత్మకూరు: నాయీబ్రాహ్మణ సంఘం శుక్రవారం ఏర్పాటైంది. మండల గౌరవాధ్యక్షులుగా శివన్న, అధ్యక్షుడిగా పాములేటి శివ, ఉపాధ్యక్షులుగా ఎల్లప్ప, గువ్వలకుంట్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా పెద్దస్వాములు, జాలెన్న, కోశాధికారిగా అరుణ్‌కుమార్‌తో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గిరిజన గూడేలను అభివృద్ధి చేస్తాం



మాట్లాడుతున్న ఎంపీడీఓ, తహసీల్దార్

ఆత్మకూరు: చెంచు గూడేలను అభివృద్ధి చేస్తామని ఎంపీడీఓ శివనాగజ్యోతి, తహసీల్దార్ జనార్దన్ శెట్టి తెలిపారు. శుక్రవారం మండలంలోని గాజులపల్లె చెంచుగూడేన్ని సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెంచుగూడెంలో గిరిజనులకు ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి, విద్యుద్దీపాలు, నైపుణ్యమైన విద్య, ఆరోగ్యం , పౌష్టికాహారం అందజేస్తామన్నారు.

మున్సిపల్ కార్మికుల రాస్తారోకో

నందికొట్కూరు: పట్టణంలోని పటేల్ సెంటర్‌లో మున్సిపల్ కార్మికులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్నికోరారు. నూనె, చెప్పులు, సబ్బులు, యూనిఫాం, అందజేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శేఖర్, వెంకటేశ్వరగౌడు, సత్యరాజు, మాబాషా, సుందరాజు, మద్దిలేటి, శంకర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు



పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి



సభకు తరలివచ్చిన పింఛన్‌దారులు

• ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

ఆత్మకూరు: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లు అందజేస్తున్నామని ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం పెంచిన రూ.3 వేల పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వృద్ధులు సమావేశానికి వచ్చి ముసిముసి నవ్వులు నవ్వుతూ పింఛన్ తీసుకుంటుంటే తమకు ఎంతగానో సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్‌ను పెంచుతూ పోతున్నారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత శ్రీశైలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ప్రజల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. కేవలం తనను బూతులు తిట్టడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. అందుకే అతడిని బూత్ రాజాగా అభివర్ణిస్తున్నట్లు చెప్పారు. మరింత అభివృద్ధి జరగాలంటే మేలు చేసే జగనన్న ప్రభుత్వాన్నే మరోసారి ఎన్నుకోవాలన్నారు. అనంతరం ఆయన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వరరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్‌నాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, జెడ్పీటీసీ సభ్యుడు కురుకుంద శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, వరాల మాలిక్, జయకృష్ణ, రాజమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు విజయచౌదరి, విజయ్, సుల్తాన్, రాజగోపాల్, కలిముల్ల, మొమిన్ మునీర్‌బాషా, బైరాపురం షేక్‌మహబూబ్‌బాషా, ఎంపీడీఓ మోహన్‌కుమార్, కమిషనర్ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'ఇదేనా నీ తండ్రి నీకు నేర్పిన సంస్కారం'

'నా తండ్రి నన్ను పెద్దగా చదివించక పోయినా సమాజంలో గౌరవంగా వ్యవరించేలా సంస్కారాన్ని నేర్పించాడు. మరి నీకు నీ తండ్రి నేర్పిన సంస్కారం ఇదేనా' అని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి.. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని ప్రశ్నించారు. ప్రతి సారి తనను కొడకా, ముండమోపీ అని బూతులు తిట్టడం చూస్తే నీ తండ్రి ఎంత సంస్కారం నేర్పాడో తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా బూతులు మాని ప్రజాసేవలో పోటీ పడాలని హితవు పలికారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

జగనన్న సురక్ష వైద్య శిబిరాలు పేదలకు వరమని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండలం పెద్దదేవులాపురం గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్- 2 వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. పేదల వైద్యం కోసం ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఆరోగ్య శ్రీ పథకంలో పలు వ్యాధులను చేర్చి కార్పొరేట్ వైద్యం చేయించుకునే అవకాశం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కల్పించారన్నారు. ఇంటింటికి వైద్యులను పంపి పరీక్షలు నిర్వహించి మెరుగైప వైద్యం అవసరమైన వారిని గుర్తించి ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారన్నారు. వైద్య శిబిరానలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వరరెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ అధ్యక్షులు పుల్లారెడ్డి, సింగల్‌విండో చైర్మన్ శివలింగం, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ విక్రమ్‌సింగ్, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్‌నాయుడు, కృష్ణారెడ్డి, బాబు, నాగేంద్రనాయక్ పాల్గొన్నారు.



మందులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

గ్రామాలు అభివృద్ధి చేశాం

శ్రీశైలం నియోజకవర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. కురుకుంద గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కురుకుంద గ్రామంలో రెండు సచివాలయాలకు రూ.31,51,93,823 ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు రూ.33 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈ ఒక్క గ్రామంలోనే ఇన్ని కోట్ల అభివృద్ధి చేసినా ప్రతిపక్ష పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి కనిపించడం లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పుడు హామీలతో వచ్చినా నమ్మొద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వరరెడ్డి, ఆత్మకూరు జెడ్పీటీసీ సభ్యుడు శంకర్‌రెడ్డి, సర్పంచ్ మహబూబ్‌బీ, ఎంపీటీసీ అబ్దుల్‌కలాం, పార్టీ నాయకులు కోట్ల నాగేశ్వరరెడ్డి, మాబాషా, వెంకటేశ్వర్లు, చాకలి శివన్న, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



కురుకుందలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

సైనికుల్లా పనిచేయాలి

• శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

పగిడ్యాల: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి సూచించారు. శుక్రవారం పార్టీ మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు పుల్యాల నాగిరెడ్డి స్వగృహంలో ఆయన ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిద్దార్థరెడ్డి మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పచ్చ మీడియా అబద్ధాలను తిప్పికొట్టాలని సూచించారు. కార్యకర్తలు నిరుత్సాహానికి గురికారాదని ప్రతి ఒక్కరికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తోందని ధైర్యం చెప్పారు. ప్రభుత్వం చేసే మంచిని వివరిస్తూ మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునేంత వరకు విశ్రమించరాదన్నారు. సమావేశంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, నెహ్రూనగర్ ఎంపీటీసీ చంద్రమోహన్‌నాయుడు, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉస్మాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నందికొట్కూరు: పట్టణంలోని నయార పెట్రోల్ బంకు ఆవరణలో రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్స్ ఫెడరేషన్ క్యాలెండర్-2024ను శుక్రవారం బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యువకులకు లక్షల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేసి ఒక్కో సచివాలయంలో 14 మందికి ఉద్యోగాలిచ్చారన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించి జగనన్న చరిత్రలో నిలిచారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో యువకులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, నాయకులు రవీంద్రారెడ్డి, శ్రీకాంత్, విజ్జి, విద్యార్థి సంఘం నాయకులు సురేష్, శేఖర్, దిలీప్, ఆశోక్, వెంకటేష్ పాల్గొన్నారు.

పరామర్శ

నందికొట్కూరు రూరల్: మండల పరిధిలోని కొణిదేల గ్రామ ఎంపీటీసీ సభ్యుడు చందమాల సురేష్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న సిద్ధార్థరెడ్డి శుక్రవారం హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

• ఏడీఏ ఆంజనేయ



మాట్లాడుతున్న ఏడీఏ ఆంజనేయ

పాములపాడు: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ ఆంజనేయ సూచించారు. శుక్రవారం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో సర్పంచు వరప్రసాదరావు అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, ఇప్పటికే ప్రజలకు అందుతున్న వాటి గురించి వివరించారు. ఆధార్, మెడికల్, హెచ్‌పీ గ్యాస్ క్యాంపులను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోపీక్రిష్ణ, ఈఓపీఆర్డీ శ్రీనివాసులునాయుడు, డాక్టర్ నాగలక్ష్మి, పశు వైద్యాధికారి అనిల్, మండల వ్యవసాయాధికారి ఫణీశ్వరరెడ్డి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలు



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ క్రిష్ణమూర్తి



కంటి పరీక్షలు చేయించుకుంటున్న మహిళ

నందికొట్కూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల వల్ల ప్రజల చెంతకే మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరాన్ని సర్పంచ్ రవియాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శోభారాణి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పబ్బతి రవి, ఈఓఆర్డీ సంజన్న, వైద్యులు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం

కొత్తపల్లి: ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పేదలకు వరమని ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలత అన్నారు. శుక్రవారం దుద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ మేరితో కలిసి పరిశీలించారు. 394 మందికి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు దీపానాగవేణి, మహబూబ్‌బాషా, విజయేంద్ర, జబీర్, దాక్షాయని, శ్యామ్, సర్పంచు చందమాల శోభలత, ఎంపీటీసీ రమిజాబీ పాల్గొన్నారు.

ప్రాతకోటలో..

పగిడ్యాల: మండలంలోని పడమర ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 504 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యాధికారి కృష్ణమూర్తి తెలిపారు. ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ భారతీ, ఎంఈఓ సుభాన్, డాక్టర్లు విలాయత్, క్రిష్ణమూర్తి, జాకీ, పంచాయతీ కార్యదర్శి సమత యశోదర పాల్గొన్నారు.



బిజినవేములలో పేర్లు నమోదు చేయించుకుంటున్న గ్రామస్తులు

భక్తిశ్రద్ధలతో అంజన్న విగ్రహ ప్రతిష్ట



విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



ప్రతిష్ఠించిన అభయ ఆంజనేయ విగ్రహం

మిడుతూరు: మండల పరిధిలోని తలముడిపి గ్రామ చెరువు కింద శ్రీశైలం కుడి కాలువ గట్టు పక్కన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠను శ్రీ విద్య సుందర సరస్వతీ పీఠం యశోదర కుమార శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతిష్ఠ కార్యక్రమంలో ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దత్త ఆశ్రమ వ్యవస్థాపకులు మల్లికార్జున రావు ఆశీర్వచనాలు స్వీకరించారు. విగ్రహ దాత ఆల్లె వెంకటరమణారెడ్డి, ప్రమీల దంపతులు ప్రతిష్ఠా కార్యక్రమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ వెంకటేశ్వర్లు, సహకార సొసైటీ అధ్యక్షులు నాగతులసిరెడ్డి, మార్కెట్‌మార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో గిరిజన విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పీఓ, ప్రిన్సిపాల్

శ్రీశైలంప్రాజెక్ట్: ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో శ్రీశైలం గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. గత నెల 28 నుంచి 30వ తేదీ వరకు విజయనగరం జిల్లా పి.కోనవలసలో అండర్ -17 విభాగంలో నిర్వహించిన గేమ్స్, స్పోర్ట్స్‌లో గురుకుల పాఠశాల విద్యార్థులు హ్యాండ్‌బాల్‌లో ప్రథమ స్థానం, జావెలిన్‌త్రోలో ఎస్.గౌతం నాయక్ ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.జాన్‌మెషయ్య శుక్రవారం తెలిపారు. విద్యార్థులను శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్.పి.రవీంద్రారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ ఆర్.పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు.

అలరించిన సంప్రదాయ నృత్యప్రదర్శన



సంప్రదాయ నృత్యప్రదర్శనలో కళాకారులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలయ దక్షిణమాఢవీధిలోని నిత్యకళావేదికపై హైదరాబాద్‌కు చెందిన శ్రీలక్ష్మీనరసింహస్వామి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వారిచే నిర్వహించిన సంప్రదాయ నృత్యప్రదర్శన భక్తులను అలరించింది. గణేశస్తుతి, శివాష్టకం, భో..శంభో, శంకరా శశిధర, హిమగిరి తనయే తదితర గీతాలకు, అష్టకాలకు కావ్య, శివగాయత్రి, వైష్ణవి, శివాని, రాధ, శ్రీకరి, అక్షర, అక్షయ, బృంద, శ్రావ్య, సమీక్ష, మణికంఠ, పద్మావతి తదితరులు నృత్యప్రదర్శన ఇచ్చారు.

మహానందీశ్వరుడికి పల్లకీ సేవ



ఆత్మకూరు: మహానంది పుణ్యక్షేత్రంలో శుక్రవారం కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామికి పల్లకీసేవ నిర్వహించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే పూజల్లో భాగంగా మంగళవాయిద్యాల మధ్య స్వామిఅమ్మవార్లను పల్లకీలో ఆశీనులను చేసి పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చాలి

పాములపాడు: అంగన్ వాడీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాటికి అంగన్‌వాడీల సమ్మె చేపట్టి 25 రోజులైంది. వారికి సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు, జీవనశైలీలో మార్పుల వల్ల ప్రస్తుతం ఇస్తున్న వేతం సరిపోదన్నారు. ప్రభుత్వం ఎక్కువ పని చేయిస్తూ తక్కువ వేతనం ఇవ్వడం తగదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేశ్వరరావు, స్వామన్న, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

బీజేపీ మతతత్వ పార్టీగా వ్యవహరిస్తోంది

పాములపాడు: బీజేపీ మతతత్వ పార్టీగా వ్యవహరిస్తుందని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని బీజేపీ తమ రాజకీయాలకు ఉపయోగించుకుంటోందన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వరరావు, మండల కార్యదర్శి స్వామన్న, నాయకులు వెంకటేశ్వరరావు, ఏసేపు, రమణ పాల్గొన్నారు.

రీ సర్వేతో భూవివాదాలకు చెక్

పాములపాడు: రీ సర్వేతో భూవివాదాలకు చెక్ పడనుందని తహసీల్దార్ రత్నరాధిక అన్నారు. మండలంలో రీ సర్వే పూర్తైన వాడాల, భానుముక్కల గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రోన్ ద్వారా పొలాల కొలతలు వేశామన్నారు. విస్తీర్ణం తెలుపుతూ రైతులకు నోటీసులు పంపిస్తామన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో రీ సర్వే డీటీ పఠాన్‌బాబు, మండల సర్వేయర్ భాస్కర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్న



పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

మిడుతూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ సారథి అని ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, సహకార సొసైటీ అధ్యక్షులు నాగతులసి రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను రూ.3000 పెంచి లబ్ధిదారులకు అందజేయడం సంతోషకరమన్నారు. అనంతరం నూతన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నబిరసూల్, సుంకేసుల సర్పంచ్ ఇందిరమ్మ, జలకనూరు ఎంపీటీసీ సభ్యుడు హరి సర్వోత్తమరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

జూపాడుబంగ్లా: విద్యార్థులు చదువుతో పాటుక్రీడల్లో రాణించాలని పారుమంచాల సర్పంచ్ మాధవరం ప్రకాశం తెలిపారు. శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద ఆడుదాం-ఆంధ్ర క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి టీషర్టులు, టోపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ కొలువులు పొందాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కర్ణ, రసూల్, ఏసన్న, రామచంద్రుడు పాల్గొన్నారు.

కారు, సుమో ఢీ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలానికి మూడు కిలోమీటర్ల దూరంలోని సాక్షిగణపతి ఆలయానికి సమీపంలో శుక్రవారం కారు, సుమో ఢీకొన్నాయి. సుమో సున్నిపెంట నుంచి శ్రీశైలం వెళ్తుండగా.. శ్రీశైలం నుంచి ముఖద్వారం మార్గం వైపు వస్తున్న విజయవాడకు చెందిన బీఎండబ్ల్యూ కారు ఢీకొన్నాయి. కారు సుమోను ఢీకొట్టి, అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సైతం ఢీకొంది. ప్రమాదంలో రెండు వాహనాల్లో ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు.